క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేటటౌన్ : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులకు వేసవిలో శిక్షణ ఇచ్చేందుకు రిసోర్స్ పర్సన్‌లకు అర్హత గల ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు డీఈఓ అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు దరఖాస్తు ఫారాలను నింపి ఈ నెల 24వ తేదీలోపు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

కానిస్టేబుల్‌కు నివాళి



రాంబాబు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ

సూర్యాపేటటౌన్ : మునగాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ముకుందాపురం వద్ద జాతీయ రహదారి 65పై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ రాంబాబు భౌతికకాయానికి ప్రభుత్వ హాస్పిటల్‌లో ఎస్పీ కె.నరసింహ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. దహన సంస్కారాల నిమిత్తం కానిస్టేబుల్ కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం అందించారు. ఎస్పీ వెంట మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, సూర్యాపేట పట్టణ సీఐ వీర రాఘవులు, పోలీసు సంఘం అధ్యక్షుడు రామచందర్ గౌడ్, మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం, పోలీసు సిబ్బంది, మృతుడి బంధువులు ఉన్నారు.

కానిస్టేబుల్ మృతికి సంతాపం

తిరుమలగిరి : తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తూ గుండెపోటుతో మరణించిన రమేష్ రాథోడ్‌కు మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఘనంగా నివాళులర్పించారు. రమేష్ రాథోడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్య పెంచాలి



మాట్లాడుతున్న డీఈఓ అశోక్

పెన్‌పహాడ్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ అశోక్ సూచించారు. మంగళవారం పెన్‌పహాడ్ కేజీబీవీలో కనీస సామర్థ్యాల సాధన, అభ్యసన ఫలితాలపై మండల స్థాయిలో ఎంఈఓ నకిరేకంటి రవి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బడిబాట కార్యక్రమంలో గ్రామ విద్య రిజిస్టర్‌ను అప్‌డేట్ చేయాలన్నారు. బడిఈడు పిల్లలందరినీ సర్వే చేసి ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విధంగా చూడాలన్నారు. 2024–25 విద్యా సంవత్సరంలో 1 నుంచి 10వ తరగతి వరకు సబ్జెక్టుల వారీగా విద్యార్థుల ప్రగతిని, విద్యార్థుల స్థాయిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమీక్షించారు. కేజీబీవీలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సమావేశంలో మండల నోడల్ అధికారి వస్రాంనాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, ప్రభాకర్, ఎస్ఓ ఆసియా జబీన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రద్దు చేసేదాకా పోరాటం



మాట్లాడుతున్న మహమ్మద్ అబ్బాస్

సూర్యాపేట అర్బన్ : మైనార్టీ హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్లును రద్దు చేసేదాకా పోరాటం ఆగదని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్బాస్ స్పష్టం చేశారు. మంగళవారం సూర్యాపేట పట్టణంలో 'వక్ఫ్ సవరణ చట్టం 2025– రాజ్యాంగ విరుద్ధం' అనే అంశంపై సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌కు ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఖండించాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సెమినార్‌లో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మౌలానా ముజఫర్ అత్తర్ సాహబ్, మమ్మద్ ఖాలేద్ అహ్మద్, ముఫ్తీ మహ్మద్ అసలర్ సాహెబ్ , హమీద్ ఖాన్, నిజాముద్దీన్, ములకలపల్లి రాములు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, జహంగీర్ పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో జైలుశిక్ష

సూర్యాపేటటౌన్: జనగామ రోడ్డులో ఈ నెల 18వ తేదీ సాయంత్రం పోలీస్ సిబ్బంది నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తిని మంగళవారం సూర్యాపేట స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. వెంకటరమణ ముందు మంగళవారం హాజరుపర్చగా.. జైలు శిక్షతోపాటు రూ.4వేలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు ఎస్ఐ బాలునాయక్ తెలిపారు.

జూన్ 9నుంచి లోక్‌అదాలత్

చివ్వెంల : జిల్లా కోర్టు ప్రాంగణంలో జూన్ 9 నుంచి 14 వరకు స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఫర్హీన్ కౌసర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెక్ బౌన్స్ కేస్, ప్రామిసరీ నోట్లకు సంబంధించిన వాటిపై ఈ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇంటర్‌లో 'సర్కార్' విద్యార్థుల ప్రతిభ



సారిక, ఎంపీసీ(962), సూర్యాపేట జూ.కాలేజీ



అఖిల, బైపీసీ(930) సూర్యాపేట జూ.కాలేజీ

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కట్ట సారిక 962 మార్కులు, బైపీసీ విభాగంలో కె.అఖిల 930 మార్కులు, ఎంపీసీ విభాగంలో కె.హర్షిత 901 మార్కులు, హెచ్‌ఈసీ విభాగంలో శాహీన్ 829 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ యాదయ్య, అధ్యాపకులు అభినందించారు.

ప్రతిభ కనబర్చిన కస్తూరిబా విద్యార్థులు

చివ్వెంల : రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ ఆశ్రమ కళాశాలకు చెందిన ఇంటర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఫస్టియర్ సీఈసీ విభాగంలో పి.సాహితి 500 మార్కులకు 368 మార్కులు సాధించింది. ఎంపీహెచ్‌డబ్ల్యూ మొదటి సంవత్సరం విభాగంలో పి.ఉష 500 మార్కులకు 462 సాధించింది. ఎంపీహెచ్‌డబ్ల్యూ ద్వితీయ సంవత్స రం విభాగంలో జి.మౌనిక 1000 మార్కులకు 953 మార్కులు సాధించింది. సీఈసీ ద్వితీయ సంవత్సరం విభాగంలో జి.అక్షయ 1000 మార్కులకు 798 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.



శ్రీలత, ఎంపీసీ(467) ఎస్సీ గురుకులం



వర్షిత, బైపీసీ(432) ఎస్సీ గురుకులం

ఎస్సీ గురుకులం బాలికల హవా..

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినులు మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో హవా చూపారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో ఈ కళాశాలకు చెందిన బి.అక్షిత 1000 మార్కులకుగాను 991, బైపీసీలో బి.మైత్రి 982, మొదటి సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో సీహెచ్.శ్రీలత 470 మార్కులకు గాను 467, బైపీసీలో సీహెచ్.వర్షిత 440 మార్కులకు గాను 432 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో 15 మంది బాలికలు 900 మార్కులకుపైగా, ప్రథమ సంవత్సరంలో 22 మంది బాలికలు 400 మార్కులకు పైగా సాధించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచారు. కాగా మొదటి సంవత్సరం ఫలితాలలో 81.25 శాతం, ద్వితీయ సంవత్సరంలో 79.2 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అరుణ తెలిపారు.

నాగారంలోని బీసీ గురుకులంలో..



బి.కార్తీక్, ఎంపీసీ(977)



పి.చరణ్, బైపీసీ(819)



ఎం.అఖిల్, సీఈసీ(826)

నాగారం : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో నాగారం మండలానికి చెందిన మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో బి.కార్తీక్ 977/1000, ఎన్.సందీప్ 948/1000, బైపీసీ విభాగంలో పి.చరణ్ 819/1000, సీఈసీ విభాగంలో ఎం.అఖిల్ 826/1000, అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో వి.మనోజ్ 460/470, బైపీసీ విభాగంలో ఎస్.మహేష్ 334/470, సీఈసీ విభాగంలో డి.విజయ్ 468/500 మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ జి.సునీత తెలిపారు.

మోడల్ విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు

ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షా ఫలితాల్లో పసునూర్ మోడల్ స్కూల్/ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో ఆడెపు లాహరి 969/1000, బైపీసీ విభాగంలో పాల్వాయి ఉజ్వల 956/1000, వై.వంశీ 920/1000, ఎంఈసీ విభాగంలో గోపగాని శివ 707/1000, సీఈసీ విభాగంలో ధర్మారపు శివాని 618/1000, అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సఫియా అంజుమ్ 393/470, బైపీసీ విభాగంలో మల్లేపాక శృతి 421/440, సీఈసీ విభాగంలో శివాని 297/500 మార్కులు సాధించినట్లు మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ బల్గూరి చంద్రబాబు తెలిపారు.

గురుకుల విద్యార్థుల హవా



గుంటోజు శశికిరణ్, ఎంపీసీ(989)



మత్స్యగిరి, ఎంపీసీ (989)

తుంగతుర్తి : ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రంలోని గురుకుల కళాశాలల విద్యార్థులు విజయభేరి మోగించారు. మైనార్టీ గురుకులంలో ద్వితీయ సంవత్సరంలో 100శాతం, ప్రథమ సంవత్సరంలో 61 శాతం, తెలంగాణ గిరిజన బాలికల గురుకులంలో ద్వితీయ సంవత్సరంలో 95శాతం, ప్రథమ సంవత్సరంలో 62శాతం, టీఎస్ ఆర్ఎస్ గురుకులంలో ద్వితీయ సంవత్సరంలో 87.8, ప్రథమ సంవత్సరంలో 85.4శాతం, ఆర్బీఆర్బీ గురుకులంలో ద్వితీయ సంవత్సరంలో 77.4శాతం, ప్రథమ సంవత్సరంలో 66.6శాతం, ప్రభుత్వ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 64శాతం, ప్రథమ సంవత్సరంలో 17శాతం ఉత్తీర్ణత సాధించారు. టీఎస్ ఆర్ఎస్ గురుకులంలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో గుంటోజు శశికిరణ్ 989/1000, మత్స్యగిరి 989/1000, లోకేష్ 981/1000, బైపీసీ విభాగంలో పి.కళ్యాణ్‌రామ్ 983/1000, అలాగే ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో ఎస్.ఆర్.సందీప్ 463/470, ఆర్.సుఖేందర్ 460/475, గిరిజన బాలికల గురుకులంలో ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో పి.బిందు 950/1000, కె.వేదశ్రీ 945/1000 వి.అక్షిత 944/1000 మార్కులు సాధించినట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ తెలిపారు.

కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లో..



బి. భూమిక, బైపీసీ(981)



కె. కల్పన, ఎంపీసీ(927)

పెన్‌పహాడ్ : ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో మండల కేంద్రంలోని కేజీబీవీ, అనాజిపురం ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మంగళవారం వెలువడిన పరీక్షా ఫలితాల్లో కేజీబీవీలో మొదటి సంవత్సరంలో ఆర్. దీప్తి ఎంపీసీ 416 మార్కులు, కె. పవిత్ర బైపీసీ 375 మార్కులు, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో కె. కల్పన ఎంపీసీ 927 మార్కులు, ఎస్. స్పందన బైపీసీ 882 మార్కులు సాధించారు. ఆదర్శ కళాశాలలో మొదటి సంవత్సరంలో టి. వంశిక ఎంపీసీ 457 మార్కులు, ఎం. ప్రతీక బైపీసీ 393 మార్కులు, ఎస్. రమ్య సీఈసీ 343 మార్కులు, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బి. యుగేందర్ ఎంపీసీ 943మార్కులు, బి. భూమిక బైపీసీ 981మార్కులు, జి.అర్చన సీఈసీ 904మార్కులు సాధించినట్లు కేజీబీవీ ఎస్ఓ ఆసియా జబిన్, ప్రిన్సిపల్ కోడి లింగయ్య తెలిపారు.

సత్తాచాటిన 'మోడల్' విద్యార్థులు



మార్య, ఎంపీసీ(933)



సుమశ్రీ,ఎంపీసీ(465)

ఆత్మకూర్ (ఎస్) : ఇంటర్ ఫలితాల్లో మండల పరిధిలోని మోడల్ స్కూల్, నెమ్మికల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 92 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో మొత్తం 71 మంది విద్యార్థులు హాజరు కాగా 36 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో గుండగాని హరిణి ఎంపీసీ విభాగంలో 412 మార్కులు సాధించింది. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో కాటూరి పూజా 867 మార్కులు సాధించింది.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో పసునూటి సుమశ్రీ ఎంపీసీలో 465 మార్కులు సాధించింది. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో పోలేపాక మార్య 933 మార్కులు సాధించాడు. వొకేషనల్ కోర్స్ మొదటి సంవత్సరంలో గుప్త శివం 441 మార్కులు సాధించాడు. వొకేషనల్ ద్వితీయ సంవత్సరంలో ధరావత్ సందీప్ 991 మార్కులు సాధించాడు.

తిరుమలగిరిలోని 'మోడల్' కళాశాలలో

తిరుమలగిరి : ఇంటర్ పరీక్షా ఫలితాల్లో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.సంజీవ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఆర్.కావ్యకు 957 మార్కులు, బైపీసీలో ఎస్.భవానికి 954 మార్కులు, ఎం.రిష్మకు 950 మార్కులు వచ్చినట్లు పేర్కొన్నారు.

మద్దిరాల కేజీబీవీలో..

మద్దిరాల : ఇంటర్ ఫలితాలలో మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇంటర్ మొదటి సంవత్సరానికి చెందిన జి.ఉదయశ్రీ ఎంపీసీలో 315మార్కులు, బైపీసీకి చెందిన జి.శ్రీనిధి 392 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కె.సరిత 747 మార్కులను, బైపీసీలో పి.ఉమ 896 మార్కులు సాధించారు.

'జయ' కళాశాల విద్యార్థుల ప్రభంజనం..

సూర్యాపేటటౌన్: ఇంటర్ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని జయ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు జయ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి సన్మానించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో జి.మనో వర్షిత 468, డి.సిరి 468, ఆర్.సిద్ధార్థ 468, ఎండి.సాదియా 467, బి.శ్రీవర్ష 466, జి.శ్రీనిఖ 466, అశువర్ధన్ రెడ్డి 466, ఎండి.ముస్కాన్ 466, ఎండీ అజీజ్ యుఆర్ రెహమాన్ 466, ఎస్.శ్రీలక్ష్మి 465, ఎస్.నిహారిక 465, జి.లాస్య 465, ముజ్‌తబాఖాన్ 465 మార్కులు సాధించినట్లు తెలిపారు. 460కు పైగా మార్కులను 46 మంది, 450కు పైగా మార్కులను 70 మంది విద్యార్థులు సాధించినట్లు చెప్పారు. బైపీసీ గ్రూపులో జె.శ్రీనిత్య 432, ఎం.విజిత 430, జె.మానస 430 మార్కులు సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో కె.యామిని 992, వి.బిందు మాధవి 991, అమిత్ సూర్య 989, బి.రిషిక 989, టీ.అమూల్య 988, ఎస్.నక్షత్ర 988, జి.తేజశ్రీ 987, శ్రీ హన్సితశ్రీ 987, హన్సిని 986, ప్రియదర్శిని 985, కె.సింధూర 984, కావ్యశ్రీ 982, బి.లాస్య 982, ఉజ్వన్ 981 మార్కులు సాధించినట్లు చెప్పారు. 980కి పైగా మార్కులను 13 మంది, 950కి పైగా మార్కులను 43 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. బైపీసీ గ్రూపులో టీ.తరుణ్ 983, జీవీ. అవినిష్ 980 మార్కులు సాధించారని చెప్పారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటు కళాశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ అభినందించారు.



ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

పోలీసుల పేరుతో వాహనాలు తనిఖీ చేస్తే ఫిర్యాదు చేయాలి

సూర్యాపేటటౌన్: సాధారణ దుస్తులు ధరించి పోలీసుల పేరు చెప్పి ఎవరైనా వాహనాలు తనిఖీలు చేస్తూ డబ్బులు వసూలు చేస్తే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ కె.నరసింహ ఒక ప్రకటనలో సూచించారు. పోలీసు సిబ్బంది ఎవరు కూడా సివిల్ డ్రెస్‌లో వాహనాలు తనిఖీ చేయరని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ యూనిఫామ్ ధరించి వాహన తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు.

25 నుంచి శిక్షణ తరగతులు

తాళ్లగడ్డ : దేవాలయాలు, ధార్మిక సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని భగవద్గీత మందిరంలో ఏప్రిల్ 25 నుంచి ఉచితంగా ఆధ్యాత్మిక, వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు శిక్షణ తరగతుల కన్వీనర్లు నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్ కుమార్‌లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 13 రోజుల పాటు నిర్వహించే తరగతులకు 8 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలను పంపించాలని పేర్కొన్నారు.

మినహాయింపు పొందాలి

సూర్యాపేట అర్బన్ : ఈ నెల 30లోపు 2025–26 సంవత్సరానికి గానూ ఇంటి పన్ను చెల్లించి 5శాతం మినహాయింపు పొందాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు ఇళ్ల యజమానులను నుంచి ఇంటి పన్నులు వసూలు చేశారు.

రెస్టారెంట్‌కు జరిమానా

సూర్యాపేట అర్బన్ : పట్టణంలోని ఎంజీ రోడ్డులో గల సాయి బృందావన్ బార్ అండ్ రెస్టారెంట్‌ను మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది మంగళవారం తనిఖీ చేశారు. రెస్టారెంట్‌లో ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన చికెన్‌ను పరిశీలించి సాయిబృందావన్ బార్ అండ్ రెస్టారెంట్ యజమానికి రూ.5వేల జరిమానా విధించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ మస్కాపురం సురేష్, జవాన్లు కొండేటి వెంకన్న, పరశురాములు పాల్గొన్నారు.

కొనుగోళ్లు వేగవంతం చేయాలి

సూర్యాపేట అర్బన్ : ఐకేపీ కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కందాల శంకర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ

పెన్‌పహాడ్ : ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం వైద్య సిబ్బంది కృషి చేయాలని డీఎంహెచ్‌ఓ కోటాచలం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని తనిఖీ చేశారు. అనంతరం వైద్యసిబ్బందికి నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యాధికారి స్రవంతి పాల్గొన్నారు.

ఐక్యంగా పోరాడాలి

సూర్యాపేట అర్బన్ : తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ ఉద్యోగుల హక్కుల కోసం జాయింట్ యాక్షన్ కమిటీ ద్వారా నిరంతరం పోరాడాలని సంఘం నాయకులు అన్నారు. మంగళవారం పట్టణంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ కార్మికులు, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ జానివియా, ప్రధాన కార్యదర్శి భూపాల్, ఉపాధ్యక్షుడు బి. పాండు నాయక్, కార్యదర్శి డి.శ్యామ్, కార్యదర్శి డి.స్వామి, కో చైర్మన్ జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- ఎమ్మెల్యే మందుల సామేల్




నూతనకల్: సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

తిరుమలగిరి : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జరిగిన వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించిందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, పాఠశాల కమిటీ చైర్మన్ కొంపెల్లి ఉమారాణి, ప్రధానోపాధ్యాయుడు కె.అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే 'భూ భారతి'

నూతనకల్ : భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం 'భూ భారతి' పోర్టల్‌ను తీసుకొచ్చిందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించే భూ భారతి అవగాహన సదస్సుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరవుతున్న సందర్భంగా మంగళవారం సభా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి పర్యటనకు రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ, జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి, తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఇందిర, నాగం సుధాకర్ రెడ్డి, పాల్వాయి నాగరాజు, భూరెడ్డి సంజీవరెడ్డి, ఎలిమినేటి కృష్ణప్రశాంత్, గుగులోతు కృష్ణ, బొడ్డుపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం



మద్దిరాలలో బీఆర్ఎస్ జెండా ఊపి ఎడ్లబండ్లకు స్వాగతం పలుకుతున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్

మద్దిరాల : అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. వరంగల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన రైతులు ఎడ్లబండ్లతో బయలుదేరగా మంగళవారం సాయంత్రం అవి మద్దిరాల మండల కేంద్రానికి చేరడంతో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ బీఆర్ఎస్ పార్టీ జెండాను ఊపి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగేందర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్, మాజీ వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, మందడి సోమిరెడ్డి, కోడి శ్రీనివాస్‌యాదవ్, సీతయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపిక

తాళ్లగడ్డ (సూర్యాపేట): ఢిల్లీలోని ఇందిరాగాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు జరగనున్న సెకండ్ ఏషియన్ యోగాసన స్పోర్ట్స్ చాంపియన్‌షిప్‌కు ఉమ్మడి జిల్లా నుంచి సూర్యాపేటకు చెందిన గుడూరు నాగేశ్వర్‌రావు ఎంపికయ్యారు. నాగేశ్వర్‌రావును మంగళవారం యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రాయనబోయిన శ్రీనివాస్‌యాదవ్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్‌రావు, జనరల్ సెక్రటరీ నందనం కృపాకర్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్) ఆవిర్భావ వేడుకలు

సూర్యాపేట అర్బన్ : మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, రష్యా విప్లవ రథసారథి లెనిన్ స్ఫూర్తితో ప్రజా పోరాటాలను నిర్మించాలని సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్‌కుమార్ అన్నారు. మంగళవారం సీపీఐ (ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవం, లెనిన్ జయంతి సందర్భంగా చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పార్టీ దిమ్మెపై జెండా ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, దేశోజు మధు పాల్గొన్నారు.

నూతనకల్ : లెనిన్ జయంతి, సీపీఐ(ఎంఎల్) ఆవిర్భావ వేడుకలను సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దింటి రంగారెడ్డి, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, దేసోజు మధు, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : లెనిన్ జయంతి, సీపీఐ(ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని యానాల వీరారెడ్డి స్మారకస్థూపం వద్ద సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, అరుణోదయ రాష్ట్ర నాయకులు తడకమళ్ల సంజీవ్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో మంగళవారం మార్క్సిస్టు మహా ఉపాధ్యాయుడు లెనిన్ జయంతి, సీపీఐ(ఎంఎల్) 56వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ జెండాను ఆ పార్టీ నాయకుడు వడకాల బయ్యన్న ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, పోలెబోయిన లింగయ్య, మధుకర్, పి.నాగయ్య, ఎం.నాగయ్య పాల్గొన్నారు.



సూర్యాపేట అర్బన్: నివాళులర్పిస్తున్న నాయకులు

ఘనంగా వేణారెడ్డి జన్మదిన వేడుకలు



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న కొప్పుల వేణారెడ్డి

భానుపురి : సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్, పీసీసీ సభ్యుడు కొప్పుల వేణారెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పార్టీ జిల్లా కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. మార్కెట్ కార్యాలయంలో ఉద్యోగులు, మార్కెట్ వర్గాలు జన్మదిన వేడుకలను నిర్వహించారు. భక్తాంజనేయ స్వామి ఆలయంలో వేణారెడ్డి పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పట్టణంలోని పలు వార్డుల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

భూ భారతి చట్టంతో అధికార వికేంద్రీకరణ

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

భానుపురి : భూ భారతి చట్టం –2025 అమలుతో అధికార వికేంద్రీకరణ జరుగుతుందని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. మంగళవారం సూర్యాపేటలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి మాట్లాడారు. మండల స్థాయిలో భూ సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో తెలుసుకునేందుకే ప్రజలకు చట్టంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. సదస్సులో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆర్‌డీఓ వేణుమాధవ రావు, తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, లాల్ నాయక్, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

పెన్‌పహాడ్ : రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్, అనాజిపురం గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఎక్కువగా ఉండటాన్ని గమనించి లారీల సంఖ్య పెంచాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాంబాబు, ఆర్డీఓ వేణుమాధవ్‌రావు, తహసీల్దార్ లాలు, ఏఓ అనిల్‌కుమార్, ఏపీఎం అజయ్‌నాయక్, మహిళా సంఘం అధ్యక్షురాలు అన్నామేరి, వీఓఏ ధనలక్ష్మి, సరిత, శిరీష, ఏఈఓ మురళి పాల్గొన్నారు.

నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి

చివ్వెంల : ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. మంగళవారం సాయంత్రం మండల పరిధిలోని గుర్రంతండాలో నిర్వహిస్తున్న ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ క్రిష్ణయ్య, ఏఓ వెంకటేశ్వర్లు, సెంటర్ ఇన్‌చార్జ్ కోటేశ్వరి, ఏపీఎం సైదయ్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగు చేయాలి

తిరుమలగిరి : రైతులు ఆయిల్‌పామ్ తోటలను సాగు చేయాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి తీగల నాగయ్య కోరారు. మంగళవారం మాలిపురం గ్రామంలో రైతు ఏడుదొడ్ల వెంకటరెడ్డికి చెందిన ఆయిల్‌పామ్‌లో మొదటిసారి గెలలు కోసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఆయిల్‌పామ్ గెలల ధర టన్నుకు రూ.21 వేలు పలుకుతుందని తెలిపారు. కార్యక్రమంలో తుంగతుర్తి డివిజన్ అధికారి బి.ప్రమిత, అధికారులు, రైతులు పాల్గొన్నారు.